మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శనివారం 29 మార్చి 2025
పేజీలు 8

# ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించేం దుకు తగిన చర్యలు తీసుకో వాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదే శించారు. శుక్ర వారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి శాఖ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసులను పోలీసు అధికా రులు సీరియస్ గా తీసుకుని బాధితులకు న్యాయం జరిగే లా చూడాలని కోరారు. సమావేశంలో డిఎస్పి నల్ల పు లింగయ్య 2023 లో 31, 2024 లో 34, 2025 లో ఇప్పటిదాకా 7 ఎస్సీ ఎస్టీ కేసులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల లో నమోదు అయ్యాయని, వాటిలో 13 కేసులకు గాను 3 కేసులు చార్జిషీట్ కు రెడీగా ఉన్నాయ ని, 4 కేసులు విచారణ దశలో ఉన్నాయనీ, మరో 6 కేసులకు సంబంధించి డాక్యుమెంట్స్ రావాల్సి ఉందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ కేసులకు సంబం ధించి బాధితులకు నష్టప రిహారం అందించడంలో బడ్జె ట్ కారణంగా ఆలస్యం జరు గుతుందని సి సెక్షన్ అధికారి ని అఖిల ప్రసన్న జిల్లా కలె క్టర్ కి తెలిపారు. బడ్జెట్ వచ్చి న వెంటనే రెండు వారాల కోసారి నష్టపరిహారం చెల్లించే విధంగా చూస్తామని ఆమె చెప్పారు. సమావేశంలో గిరి జన సంఘం నాయకులు కిష్ట్యా నాయక్ జిల్లా కేంద్రంలో సేవాలాల్ భవన నిర్మాణానికి స్థలం, నిధులు కేటాయించినా నేటికీ పనులు ప్రారంభం కాలే దని కలెక్టర్ కు దృష్టికి తీసుకు వచ్చాడు. అలాగే బుడగ జంగాల సంఘం రాష్ట్ర నాయ కులు కృష్ణయ్య మాట్లాడు తూ మక్తల్ లోని 5 వ వార్డు పరిధిలో 70 మంది దాకా ఉన్న బుడగ జంగాల పిల్లల కోసం అక్కడి సమీపంలో అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయాలని కోరారు. బుడగ జంగాల సంఘం జిల్లా అధ్య క్షుడు వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 5వేల బుడ గ జంగాల కుటుంబాలు ఉన్నాయని, వారందరికీ పక్కా ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. అయితే నిరక్షరాస్యత కారణంగా బుడగ జంగాల పై దాడులు, అత్యాచారాలు జరుగుతు న్నాయన్నారు. స్పందించిన కలెక్టర్ మండలాల వారీగా బుడగ జంగాల కుటుంబాల వివరాలు సేకరించి ఆయా మండలాల తహసిల్దార్లకు ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేయించాలని సూచించారు. మాజీ కౌన్సిలర్ మహేష్ మాట్లాడుతూ.. 1994లో జిల్లా కేంద్రం సమీపం లోని ఎర్రగుట్ట వద్ద దళితు లకు ఇచ్చిన భూమి పట్టాల లో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. అలాగే పళ్ళ మాల, పళ్ళ హరిజన వాడ లోని దళితులకు గతం లో ఇచ్చిన 2.28 ఎకరాల యాదగిరి రోడ్డులోని స్మశాన వాటిక ఆక్రమణకు గురైందని, దళితుల కోసం ఎర్రగుట్ట మార్గంలోని ప్రభుత్వ స్థలంలో ఒక ఎకరా స్థలాన్ని స్మశాన వాటిక కోసం కేటాయించాలని కోరారు. ఈ విషయమై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అనంతరం ఏప్రిల్ మొదటి వారంలో జరిగే బాబు జగ్జీవన్ జయంతిని, రెండో వారంలో జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్క ర్ జయంతిని ప్రభుత్వప రంగా ఘనంగా నిర్వహిం చేందుకు అధికారులు, ఆయా కుల సంఘాల సభ్యులు సమావేశంలో నిర్ణయించారు. అవుతున్నా యని తెలిపారు. ఈ సమా వేశంలో షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి అధికారి ఉమాపతి, ఎస్సీ కార్పొరే షన్ ఈ డీ ఖలీల్, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, డి డబ్ల్యు ఓ జయ , జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, గిరిజన సంక్షేమాధికారి శత్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహిళల సంక్షేమా నికి కట్టుబడి ఉన్నామని మహబూ బ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హౌసింగ్ కార్పొ రేషన్ సౌజన్యంతో, న్యాక్ ఆధ్వర్యంలో మహిళా సంఘం సభ్యులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అందుకే ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో వారికి నిపుణులచేత శిక్షణ ఇప్పించడం జరుగుతుంది అని, నిర్మాణంలో మెలుకువలు నేర్పించేందుకు హౌసింగ్ కార్పొరేషన్ సౌజన్యంతో న్యాక్ ఆధ్వర్యంలో వారికి వారం రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. శిక్షణ పొందిన వారికి ప్రత్యేక సర్టిఫికెట్ కూడా న్యాక్ సంస్థ ద్వారా అందిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక సంక్షేమ పథకాలు మహిళల కోసమే అమలు చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. అందులో భాగంగా నిర్మాణ రంగంలో కూడా మహిళలను భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో 40 మంది మహిళా సంఘాల సభ్యులను ఎంపిక చేసి వారికి 1800 రూపాయల స్టైఫండ్ ను చెల్లిస్తూ వారికి నిపుణులచేత శిక్షణ ఇప్పిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. శిక్షణ పొందిన వారికి న్యాక్ సంస్థ ద్వారా సర్టిఫికెట్ కూడా అందజేస్తారు అని ఆయన చెప్పారు. సిమెంట్ పెల్లల (బ్రిక్స్) తయారీ కోసం వారికి బ్యాంకుల ద్వారా మరియు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, నాయకులు శ్రీనివాస్ యాదవ్, హౌసింగ్ కార్పొరేషన్ పిడి వైద్యం భాస్కర్, ఎఇ కుమార్, న్యాక్ శివ శంకర్, తహసీల్దార్ సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వేరుశనగ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

- అద్దె భవనాల్లో ఉంటున్న ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాల ఏర్పాటు చేయాలి
- ఘణపురం మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ను ఏర్పాటు చేయాలి
- అసెంబ్లీలో చర్చించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై అహర్నిశలు ఆలోచిస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్నదృఢ సంకల్పంతో ముందుకెళ్తున్నారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం శాసనసభలో మాట్లాడరు వనపర్తి నియోజకవర్గంలోని పెద్దమందడి మండలం వీరాయపల్లిలోని వేరుశనగ పరిశోధన కేంద్రానికి స్థలం కేటాయించబడి ఉందని పరిశోధన కేంద్ర నిర్మాణాన్ని వెంటనే పరిశించాలని ఆయన సభాదృష్టికి తీసుకువచ్చారు రేవల్లి, ఏదుల, శ్రీరంగాపురం మండలాలలోని తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌లు అద్దె భవనంలో కొనసాగుతున్నాయని ఈ కార్యాలయాలకు సొంత భవనాలు మంజూరు చేయాలని ఆయన కోరారు అదేవిధంగా విద్యాపర్తి పేరొందిన వనపర్తి నియోజకవర్గం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ఒక డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు నియోజకవర్గ అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థనకు స్పందించిన సంబంధిత శాఖ మాత్యులు వెంటనే వాటి మంజూరికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ముస్లింలకు పవిత్రమైన మాసం రంజాన్

## - ప్రతిఒక్కరి పై అల్లా ఆశీస్సులు ఉండాలి - ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళరాజేష్ రెడ్డి




**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్ :** ముస్లింలకు పవిత్రమైన మాసం రంజాన్ మాస అనీ'గంగజమునా తెహజీబ్' సంస్కృతి మరింత వెల్లివిరియాలని రంజాన్ పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అభిలషించారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ని సాయి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అధ్యక్షతన ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున మతపెద్దలకు తోఫాను ఎమ్మెల్యేఅందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ముస్లింలు నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసమంతా ముస్లింలు నిష్ఠతో ఉపవాస దీక్ష చేస్తారు. రోజుకు ఐదుసార్లు నమాజ్ చేస్తూ నిత్యం దైవ ప్రార్థనలతో గడుపుతారని అన్నారు.అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి ఆ తర్వాత ఫలహారాలను అందజేసి ముస్లిం సోదరులతో దీక్షను విరమింప చేశారు. అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. కఠినమైన ఉపవాస దీక్షల ద్వారా



ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ ఏర్పడుతుందన్నారు. సర్వమత సారం ఒకటేనని మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు ముస్లింల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని రాజేష్ రెడ్డి అన్నారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు హబీబ్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాగర్ కర్నూల్ తహసీల్దార్ తబితారాణి,ఆర్ డి ఓ సురేష్ మాజీ కౌన్సిలర్ నిజాముద్దీన్, ఇమామ్ లు, మౌజన్ లు, కాంగ్రెసు నాయకులు కృష్ణారెడ్డి నారాయణ గౌడ్ ఉజ్వల్ కుమార్ మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేఫ్ టేరియా ఏర్పాటు స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం లో బాగంగా మెప్మా మహిళా సంఘాల సభ్యుల చే కేఫ్ టేరియా ఏర్పాటుకు శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో సుభాష్ చంద్రబోస్ సర్కిల్ లో ఆర్ %డ% బి గెస్ట్ హౌస్ దగ్గర

మిగతా 2లో

## కేఫ్ టేరియా ఏర్పాటు స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

స్థల పరిశీలన జరిపారు. అదే విధంగా మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయనున్న పెట్రోల్ బంక్ కు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న వెటర్నరీ హాస్పిటల్ ఆవరణలో స్థల పరిశీలన చేశారు.కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,నగర పాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## చికెన్ మటన్ చేపల వ్యర్థాల సేకరణ వేలంపాట



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం చికెన్, మటన్, చేపల వ్యర్థాల సేకరణ వేలంపాట ను మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేలం పాటలో ఇద్దరూ వ్యక్తులు పాల్గొన్నారని, వై, బలరాముడు అనే వ్యక్తి ఐదు లక్షల ఒక వెయ్యి రూపాయలు అత్యధిక వేలంపాట పాడి వేలంను దక్కించుకున్నారని కమిషనర్ తెలిపారు.

## రైతులు రుణాలు తీసుకోండి
## - సింగిల్ విండో అధ్యక్షుడు జితేందర్ రెడ్డి

**అడ్డాకుల, మేజర్ న్యూస్:** రైతులు అడ్డాకుల సింగిల్ విండో ద్వారా స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను తీసుకోవాలని సింగిల్ విండో అధ్యక్షుడు జితేందర్ రెడ్డి కోరారు. శుక్రవారం అడ్డాకుల మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో జరిగిన మహాజనసభ సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అదేవిదంగా తీసుకున్న రుణాలకు వడ్డీ చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని కోరారు. రైతులకు విత్తనాలు ఎరువులు అందజేస్తామని, మరికొన్ని రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రాజవర్ధన్ రెడ్డి, వీబీ రాజు, బుచ్చన్న గౌడ్, ఏ.కృష్ణయ్య, నరసింహారెడ్డి,ఎన్.జ్యోతి, సేవకుల చంద్రశేఖర్, పులిందర్, గోపి కొండమ్మ,ఫీల్డ్ ఆఫీసర్ కల్పన, సీఈఓ వెంకటయ్య, సొసైటీ స్టాఫ్ రాఘవేంద్ర, మల్లేష్, గోవిందమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన తహశీల్దార్



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం తహశీల్దార్ బి.వెంకటేష్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉన్న కారణంగా వేసవి కాలం పూర్తయ్యే వరకు ఈ చలివేంద్రం ద్వారా కార్యాలయానికి వచ్చే ప్రజలందరికీ ప్రతిరోజు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ తెలిపారు. కావున ప్రజలు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో అర్ఐ అమర్నాథ్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్ , వకుల,రాజు, రాఘవేంద్ర , మహేష్,కార్యాలయ సిబ్బంది ,ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యువకునిపై మరో యువకుడు దాడి:కేసు నమోదు

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఒక యువకుడిపై మరొక యువకుడు దాడి చేసిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన వినోద్(18)జిల్లా కేంద్రంలో పెట్రోల్ బంక్ లో కార్మికునిగా పనిచేస్తున్నారు.అదే బంక్ లో మండల కేంద్రానికి చెందిన మరో యువకుడు సోహెబ్(18)కూడా పని చేస్తున్నాడు.ఈనెల 24వ,తేదీన ఇద్దరు యువకులు గొడవపడి ఒకరినొకరు దూషించుకున్నారు,ఈనెల 25వ,తేదీన సాయంత్రం7:30 గంటలకు వినోద్ నవాబుపేట్ నుండి మహబూబ్ నగర్ బస్సులో వెళుతుండగా నవాబుపేట శివారులో సోహెబ్ బస్సు ఆపి బస్సులో ఉన్న వినోద్‌ను కిందికి గుంజి దాడి చేశాడని,దాడిలో వినోద్ కు గాయాలయ్యాయని,ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నాడని,శుక్రవారం వినోద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

# మహమ్మద్ ప్రవక్త ఆదర్శ మార్గాలను ఆచరించాలి
## - శాంతి, సోదర భావాన్ని పెంపొందించుకోవాలి
## - కొల్లంపల్లి దర్గా పీఠాధిపతి డాక్టర్ అహ్మద్ హుస్సేన్



**అమరచింత, మేజర్ న్యూస్:** మహ్మద్ ప్రవక్త చూపిన సద్గుణ ఆదర్శ మార్గాలను ఆచరిస్తూ అల్లా చూపిన మార్గాన్ని ఎంచుకొని ఆదర్శంగా ఉండాలని నారాయణపేట జిల్లా కొల్లంపల్లి దర్గా పీఠాధిపతి డాక్టర్ అహ్మద్ హుస్సేన్ నక్షబంది సూచించారు. అమరచింత జామియా మజీద్ లో శుక్రవారం రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజాము వరకు జరిగిన షబే ఖాదర్ (జాగారం) లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రవక్త చూపిన ఆదర్శ మార్గాలను ఆచరిస్తూ ఐదు పూటల నమాజ్, హజ్ యాత్ర, దానధర్మాలు, పరోపకారం లాంటి సద్గుణ పనులను చేయాలని ఆయన కోరారు. ప్రపంచ శాంతి సోదర భావం కులమతాలకతీతంగా కలిసిమెలిసి జీవించాలని ముస్లిం సోదరులకు ఆయన కోరారు. చదువుతోపాటు ఆధ్యాత్మిక చింతనను తల్లిదండ్రులు తమతో పాటు తమ పిల్లలకు ఆచరించే విధంగా చూసుకోవాలని ఆయన సూచించారు. దైవభక్తి ఉన్నప్పుడే పెద్దలపట్ల గౌరవం, చెడు మార్గాలకు దూరంగా ఉంటారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, నాతే షరీఫ్, సలామ్ లు సామూహికంగా చదివి ముస్లింలను ఆకట్టుకున్నారు. పవిత్ర రంజాన్ నెలలో సేవలందించిన పలువురికి మజీద్ కమిటీ సభ్యులు సన్మానించి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలిమ్ అల్తాఫ్ బేగ్, ముస్లిం కమిటీ అధ్యక్షుడు అయుబ్ ఖాన్, ఫరీద్, అన్సార్, తౌఫిక్, పాష, ఖాసిం, అశ్వక్,నిస్సార్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధనకు మూలం ప్రణాళిక





**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో అకాడమిక్ బిల్డింగ్ లో ఎంబీఏ విభాగమ ఆధ్వర్యంలో రీసెర్చ్ మెథడాలజీ మరియు ప్రాజెక్టు వర్క్ రూపకల్పన పై రెండు రోజుల రాష్ట్ర స్థాయి కార్యశాల శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ప్రొఫెసర్ ఎం. ఎల్ సాయి కుమార్ మాట్లాడుతూ ,పరిశోధన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి లేదా పరికల్పనలను పరీక్షించడానికి పరిమాణాత్మక లేదా గుణాత్మక డేటాను సేకరించడానికి, విశ్లేషించడానికి మరియు అర్థం చేసుకోవడానికి ఉపయోగించే ఒక నిర్మాణాత్మక మరియు శాస్త్రీయ విధానం అని,పరిశోధనా పద్ధతి అనేది పరిశోధనను నిర్వహించడానికి ఒక ప్రణాళిక లాంటిదని,మరియు పరిశోధన యొక్క పరిధిని పరిమితం చేయడం ద్వారా పరిశోధకులను ట్రాక్‌లో ఉంచడానికి సహాయపడుతుందని, పరిశోదన పద్ధతిని వ్రాయడానికి ముందు , పరిశోధన పరిమితులు మరియు నైతిక ఆందోళనలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. ప్రొఫెసర్ చేతన్ శ్రీ వాస్తవ మాట్లాడుతూ ,శాస్త్రీయ పత్రంలోని పరిశోధనా పద్ధతి విభాగం డేటా సేకరణ మరియు విశ్లేషణ పద్ధతులు వంటి వివిధ పద్ధతి ఎంపికలను మరియు ఈ ఎంపికలను ఎందుకు ఎంచుకున్నారో వివరిస్తుందని,పరిశోధన ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ఎంచుకున్న పద్ధతులు ఎందుకు అత్యంత సముచితమో కారణాలు వివరించాలని,మంచి పరిశోధనా పద్ధతి పరిశోధన ఫలితాల విశ్వసనీయత మరియు చెల్లుబాటును నిర్ధారించడంలో కూడా సహాయపడుతుందని అన్నారు.ఉస్మానియావిశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని వ్యాపార నిర్వహణ విభాగం మాజీ డీన్ ప్రొఫెసర్ ఆర్. నాగేశ్వర్ రావు పరిశోధనలో విలువ ఆధారిత విద్య మరియు నీతి గురించి ఉదాహరణలతో వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు, డాక్టర్ జె. మాళవి, ఇంగ్లీష్ విభాగం అధిపతి, డాక్టర్ ఎ. కరుణాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, డాక్టర్ ఎస్.ఎన్.అర్జున్‌కుమార్ కన్వీనర్, డాక్టర్ జావీద్ మొహమ్మద్ ఖాన్, డాక్టర్ కె. నాగసుధ, సహ-కన్వీనర్లు, డాక్టర్. అరుంధతి రెడ్డి సమన్వయకర్త, గలెన్న, డాక్టర్ గురుస్వామి, డాక్టర్ సిలాస్, డాక్టర్ జిమ్మీ, డాక్టర్ శ్రీనివాస్, పీ ఆర్ ఓ రవి కుమార్, డాక్టర్ జె విశ్వనాత్,డాక్టర్ బషీర్ అహ్మద్ పాల్గొన్నారు.

# కేకే రెడ్డి పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం






**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక కేకే రెడ్డి పాఠశాలలో శుక్రవారం ఘనంగా వార్షికోసాని జరుపుకున్నారు ముఖ్యఅతిథిగా ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి జ్యోతి ప్రజల ప్రజలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఎం ఈ ఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాఠశాల ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి అయ్యి ఏడాదిలో విద్యార్థులు ఉన్నంత స్థానాలు సాధించారని ఇక్కడ చదువుతున్న విద్యార్థులు కూడా ఉన్నంత స్థానాలు పొందాలని కొనియాడారు విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ కె లక్ష్మారెడ్డి పాఠశాల అకాడమిక్ అడ్వైజర్ కె రఘురాం రెడ్డి ప్రిన్సిపాల్ కే కార్తీక్ కుమార్ బాలు అనిత ఉపాధ్యాయులు ఎండి పాషా విష్ణువర్ధన్ గౌడ్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మద్దూర్ తైబజారు, పశువుల సంతకు వేలం పాట

**మద్దూరు మేజర్‌న్యూస్:** మద్దూరు మున్సిపాలిటీలో పురపాలక సంఘం కమిషనర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు రైతు వేదికలో జరిగిన తైబజార్ మరియు పశువుల సంత వేలంపాట నిర్వహించారు. కూరగాయల మార్కెట్ వేలం పాటలో 22 మంది మరియు పశువుల సంతకు 20 మంది దరఖాస్తుదారులు చేసుకోగ. రైతు వేదికలో శుక్రవారం రోజు ఉదయం 11 గంటలకు వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో కూరగాయల మార్కెటును జీడి.వెంకట్రాములు, రూ.16,28,432 లకు, మరియు పశువుల సంత,బండి నాగేందర్ గౌడ్, రూ.20,31,265లకు గాను వేలంపాటను దక్కించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆయా అధికారులు రాములు నాయక్, మున్సిపాలిటీ సిబ్బంది వెంకటేష్, ఆంజనేయులు, వెంకటేష్,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దీర్ఘకాలిక రుణాలు చెల్లించాలి



**కోస్గిమేజర్ న్యూస్:** కోస్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రుణాలు పొందిన రైతులు దీర్ఘకాలిక రుణాలను చెల్లించి తిరిగి రుణాలు పొందాలని కోస్గి సహకార సంఘం చైర్మన్ తూము భీమ్ రెడ్డి అన్నారు.శుక్రవారం కోస్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ రుణాలు సకాలంలో చెల్లించి తిరిగి రుణాలు పొందలని తెలిపారు,గత 20 సంవత్సరాల నుండి కోస్గి సహకార సంఘం లో దీర్ఘకాలిక రుణాలు ఇవ్వలేదని, ఇప్పుడు ఆ రుణాలకు కోస్గి సహకార సంఘం అనుమతి పొందిన సందర్భంగా రైతులు దీర్ఘకాలిక రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, జిల్లా మానిటరింగ్ అధికారి రాములు, సింగిల్ విండో కార్యదర్శి అంజిలయ్య గౌడ్,సహకార సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## చేనేత డిజిటల్ మార్కెటింగ్ పై అవగాహన



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** చేనేత వస్త్రాల డిజిటల్ మార్కెటింగ్ పై హైదరాబాదు నుండి శుక్రవారం చేనేత జోడి శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.రాష్ట్ర అధికారి దీప్తి వారి టీమ్ నారాయణపేట కలెక్టర్ కార్యాలయం లో డిజిటల్ మార్కెటింగ్ పైనా చేనేత కార్మికులకు, చేనేత సహకార సంఘాల అధ్యక్షులకు, మాస్ట ర్ వీవర్ లకు డిజిటల్ మార్కెటింగ్ పైన అవగాహన కల్పించారు. డిజిటల్ మార్కెటింగ్లో సేల్స్ ఏవిధంగా చేయాలో హైదరాబాద్ నుంచి వచ్చినటువంటి టీం క్లుప్తంగా వివరించడం జరిగింది. జే డి.ఇందుమతి ఆర్‌డి డి.పద్మ ఓఎస్‌డి రాతన్ కుమార్ టెస్కో వారి టీం, సహాయ సంచాలకు, చేనేత జౌళి శాఖ, నారాయణపేట, రాజేష్ సహాయ అభివృద్ధి అధికారి పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పతాకాన్ని మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలి : బిఎం. ఏ.రషీద్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పతాకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎం ఎ.రషీద్ ఒక ప్రకటనలో కోరారు.మైనార్టీలు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ద్, జైన్ మరియు పార్శి) వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారాఆర్థిక పురోగతి పెంపోదించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన "రాజీవ్ యువ వికాసం పథకం" ప్రకటించిందన్నారు. ఈ పథకం క్రింద మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికను ఆమోదించినదని తెలిపారు. జిల్లలో అర్హత, ఆసక్తి కల సంబధిత పోర్టల్ లో నమోదు చేసుకోవచ్చుననీ తెలిపారు.అర్హత గల అభ్యర్థులు నిర్ణీత గడువు ఏప్రిల్ 5 లోపు తప్పనిసరిగా ఓబీ బిఎం ఎస్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలనీ సూచించారు.అభ్యర్థులు తప్పనిసరిగా నింపిన దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసి, అవసరమైన పత్రాలతో పాటు హార్డ్ కాపీని మండల ప్రజాపాలన సేవా కేంద్రం (గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీఓ కార్యాలయం) లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.గత 5సంవత్సరాలుగా మైనారిటి కార్పొరేషన్ ప్రభుత్వం నుండి సబ్సిడీని పొందిన వ్యక్తులు వారి కుటుంబ సభ్యులు ఈ పథకానికి అనర్హులనీ తెలిపారు.

# నవజాత శిశువుల్లో దృష్టిలోపాలను గుర్తించాలి

### - జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి





**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నవజాత శిశువుల్లో దృష్టిలోపాలను వెంటనే గుర్తించి తగిన చికిత్స అందించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి వైద్య అధికారులను కోరారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని మిని సమావేశ మందిరంలో హైదరాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి నవజాత శిశువుల్లో కలిగే అంధ త్వముపై చిన్నపిల్లల వైద్యులకు, వైద్యాధికారులకు, స్టాఫ్ నర్స్ లకు, నేత్రాధికారులకు పునఃశ్చరణ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణి మాట్లాడుతూ -సర్వేంద్రియానాం నయనం ప్రధానం- కావున నవజాత శిశువుల్లో కలిగే దృష్టిలోపాలను గుర్తించాలనిఅన్నారు ఈ రెటినో పతి( సమస్య 37 వారాల కంటే ముందే ప్రసవించిన శిశువులలో, శిశువు బరువు రెండు కిలో గ్రాముల కన్నా తక్కువ ఉన్న వారిలో కలుగుతుందని తెలియజేశారు. పిల్లల్లో రెటినోపతి సమస్యను వెంటనే గుర్తించి తగిన చికిత్స చేయడం వల్ల అంధత్వాన్ని నివారించవచ్చని అన్నారు హైదరాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రి రెటీనా స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ సాయి కిరణ్మయి మాట్లాడుతూ ఈ రెటినోపతి కంటి సమస్యను వెంటనే గుర్తించి తగిన చికిత్స చేయడం వలన అంధత్వాన్ని నివారించవచ్చు 37 వారాల కంటే ముందే ప్రసవించిన మరియు తక్కువ బరువు నవజాత శిశువులలో మాత్రమే ఈ రెటినోపతి ( కంటి రెటీనాలో సమస్య) సమస్య వస్తుందని వీరిపై ప్రత్యేక దృష్టి సారించాలని వైద్యులకు, స్టాఫ్ నర్స్ లకు, క్షేత్ర సాయి సిబ్బందికి సూచించారు. రేటినోపతి లోపం ఉన్న శిశువులకు మందులు లేదా లేజర్ చికిత్స చాలా సులభంగా నయం చేయవచ్చు అని తెలియజేశారు. డాక్టర్ బాల మాట్లాడుతూ ప్రతినెలకు ఒకసారి నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఈ రెటినోపతి సమస్యలున్న శిశువుల కొరకు ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తామని తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శిశువుల్లో అంధత్వాన్ని నివారించడంలో సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రవి కుమార్, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ ఉమాదేవి డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ పాండురంగ, ఆర్ బి ఎస్ కే వైద్యులు, నేత్రాధికారులు వెంకటస్వామి, వెంకటేష్, కోట్ర బాలాజీ, ఎం పి హెచ్ ఈ ఓ విజయ్ కుమార్, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ఎ ఎన్ఎంలు, పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న సురక్ష పోలీసు కళాబృందం ప్రదర్శనలు





**పాలమూరు మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని పాత డీఈవో కార్యాలయంలోని "వృతి నైపుణ్య శిక్షణా కేంద్రం"లో శుక్రవారం "సురక్ష పోలీసు కళాబృందం", కళాకారులు చేపట్టిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. "మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం, "షి టీం" బృందం కళాకారులు సంయుక్తంగా సామాజిక అవగాహన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా 2 టౌన్ ఇన్స్పెక్టర్ మహ్మద్ ఎజాజుద్దీన్ పాల్గొని మాట్లాడారు. యువత చదువు, వృత్తిపై దృష్టి పెట్టి, విలువలతో కూడిన జీవనవిధానం అలవర్చుకోవాలని, క్రమశిక్షణతో కృషి చేయడం వలన ఉత్తమ భవిష్యత్తు లభిస్తుందన్నారు. సైబర్ నేరగాళు చూపే మోసపూరిత ఆశలు, గిఫ్ట్ లు వచ్చాయని, మీరు లక్కీ డ్రా లో గెలుపొందారని, ఆన్లైన్లో తక్కువ ధరకే వాహనాలు, వస్తువులు దొరుకుతాయని చేసే మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సురక్ష పోలీసు బృందం కళాకారులు ఆట,పాట,మాటలతో కళ్లకు కట్టినట్లు వివరించారు. సైబర్ నేరానికి గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి, జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360కు సంబంధిత పోలీసు స్టేషన్ కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్ఓ శ్రీనివాస్, సురక్ష పోలీసు కళా బృందం సభ్యులు హెడ్ కానిస్టేబుల్ డి.రాములు, బి.జగదీష్, శ్రీనివాస్, శివరాములు, షి టీం సభ్యుడు రఘువరన్,సభ్యుడు వరప్రసాద్, పోలీస్ సిబ్బంది, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### - నిరసన కార్యక్రమం లో యస్ కె యం రాష్ట్ర కన్వీనర్ టీ సాగర్



**పాలమూరు మేజర్ న్యూస్ :** పంజాబ్‌లో రైతు ఉద్యమంపై పోలీసుల అణచివేతను ఆపాలని , రైతాంగానికి రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ తీగల సాగర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని కోరుతూ శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో జరిగిన నిరసన కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతాంగానికి కనీస మద్దతు ధరల చట్టం చేస్తామని, రుణ విమోచన చట్టం చేస్తామని,పంటల బీమా రైతాంగానికి ఉపయోగ పడేలా మారుస్తామన్న హామీని కేంద్ర ప్రభుత్వ నిలబెట్టుకోలేదన్నారు.రైతు సంఘాల తో చర్చించకుండా విద్యుత్ సవరణ బిల్లును పార్లమెంటులో పెట్టమని హామీ ఇచ్చి మోసగించిందన్నారు. బడా కార్పొరేట్ లకు 16 లక్షల కోట్లు మాఫీ చేశారని విమర్శించారు. భగవంత్ సింగ్ మాన్ నేతృత్వంలోని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, పంజాబ్ పోలీసులు జగ్జీత్ సింగ్ దల్లెవాల్ , శ్రవాన్ సింగ్ పాంధర్‌లతో సహా 350 మంది రైతు నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి జైలులో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.ఖనౌరి, శంభు సరిహద్దులలో ఆందోళన చేస్తున్న రైతుల టెంట్లు, వేదికలను పోలీసులు బుల్డోజర్లతో కూల్చివేసి, ట్రాక్టర్ ట్రైలర్లు, ట్రాలీలు ఇతర ఉపకరణాలను బలవంతంగా తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 3, 4 తేదీలలో పంజాబ్ అంతటా ఇలాంటి అణచివేత కొనసాగిందని ఆందోళన వ్యక్తం చేశారు. మార్చి 5 నుండి చండీగఢ్‌లో ప్రకటించిన ప్రదర్శన వారం రోజుల ధర్నాను అడ్డుకోవడానికి బల్బీర్ సింగ్ రాజేవాల్, రుల్దు సింగ్ మాన్సా వంటి నాయకులు సహా 800 మందికి పైగా సంయుక్త కిసాన్ మోర్చా కార్యకర్తలను అరెస్టు చేసి జైలులో పెట్టారని తెలిపారు. వరుస పోలీసు అణచివేత యొక్క, %ూ్రా% నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రైతుల జీవితాలను, జీవనోపాధిని నాశనం చేసిన కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపే హక్కును బలవంతంగా అణచివేస్తోంది. నిరసన తెలిపే పౌరుల రాజ్యాంగ హక్కు ప్రజాస్వామ్య సమాజానికి పునాది రాయి. %ాఖవీ% యొక్క ప్రధాన నాయకులు మరియు కార్యకర్తల అరెస్టును ధైర్యంగా ఎదుర్కొన్న పంజాబ్ రైతులు 2025 మార్చి 5న పంజాబ్ అంతటా భారీ శాంతియుత ప్రదర్శనలు నిర్వహించారు. నరేంద్ర మోడీ పాలనలో దేశంలో ప్రతిరోజూ 31 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నా పట్టించుకోవడంలేదని విమర్శించారు. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించి అప్పుల నుండి రైతులను విముక్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆలిండియా యునైటెడ్ కిసాన్ సభ జిల్లా కార్యదర్శి సి హెచ్ రాంచందర్, జిల్లా నాయకులు ఎ.రాములు,కిల్లెగోపాల్ ,లక్ష్మయ్య,రాజు, వెంకటేష్, కొండా రెడ్డి పాల్గొన్నారు.

## విద్యా నిధికి లక్ష రూపాయల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ విద్యా నిధికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన నెల జీతం నుంచి ఒక లక్ష రూపాయల చెక్కును శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ విద్యా నిధిని జనవరిలో ప్రారంభించామని, ఆసందర్భంగా విద్యా నిధికి ప్రతి నెలా తనకు వచ్చే జీతం నుంచి లక్ష రూపాయలు విరాళం ఇస్తానని ఆరోజు ప్రకటించానని. విద్యా నిధి ఏర్పాటు చేసిన సందర్భంగా లక్ష రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ కి అందజేశామని, ఇచ్చిన మాట ప్రకారం తన నెల జీతం నుంచి ఒక లక్ష రూపాయల చెక్కును మహబూబ్ నగర్ విద్యా నిధికి జిల్లా కలెక్టర్ ను కలిసి అందజేసినట్లు ఆయన చెప్పారు. విద్యా నిధి అనేది మన మహబూబ్ నగర్ పిల్లల భవిష్యత్తు కోసం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వం విద్యాసంస్థల్లో చదివే పిల్లలకు ఈ మహబూబ్ నగర్ విద్యానిధి చాలా ఉపయోగపడుతుందని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన వ్యాపారవేత్తలు, విద్యావంతులు, ఉద్యోగులు విద్యా నిధికి విరివిగా విరాళాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పరిశీలన



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి మండలం చంద్రవంచ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణా పనులను నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వార్ శుక్రవారం పరిశీలించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలోని చంద్రవంచ గ్రామంలో 193 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయగా వాటిలో 70 ఇళ్లకు అనుమతులు లభించాయి.ప్రస్తుతం ఆరు ఇండ్లు నిర్మాణా దశలో ఉండటంతో నిర్మాణ పనులను పర్యవేక్షించారు.ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని,నిర్మాణ పనులు నాణ్యతతో కొనసాగించాలని సూచించారు.ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శ్రీధర్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి,హౌసింగ్ పిడి,పంచాయతీ కార్యదర్శి సునీత తదితరులున్నారు.

## అర్హులైన ఇంద్రమ్మ ఇండ్లకు ముగ్గు పోసిన ఎంపీడీవో



**మల్దకల్ మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆ దిశగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని నాగర్ దొడ్డి గ్రామంలో ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి పర్యటించి, ఈ సందర్భంగా ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ఇంద్రమ్మ ఇండ్లు 175 మందికి మంజూరు అయినవి అన్నారు. అందులో భాగంగానే గ్రామంలో 9 మందికి ఇంద్రమ్మ ఇళ్లకు ముగ్గు పోసి, భూమి పూజ చేసి పనులను ప్రారంభించామని ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో, ఏఈ హౌజింగ్ ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి సరిత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చెక్ డాం నిర్మాణంలోటి ఏ సత్తన్న కృషి అభినందనియం..

- హరిజన.గిరిజన రైతుల బీడు భూములకు సాగునీరు - నేరెళ్ల వంపులో ధాన్యపు రాసులు
- రూ: 4.59 లక్షల ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో చెక్ డ్యామ్ నిర్మాణం
- పంటలు చేతికి రావడంతో టి ఎ సత్తన్నను ఘనంగా సన్మానించిన రైతులు









**పెద్దమందడి మేజర్ న్యూస్ :** గతంలో వాటర్ షెడ్‌లో పనిచేసిన అపార అనుభవం ఆయనది. సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న హరిజన గిరిజన రైతుల పంట పొలాలకు ఎలాగైనా సాగునీరు ఇవ్వాలని సంకల్పించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో టి ఎ గా పనిచేస్తున్న సత్యన్న దొడగుంటపల్లి చెరువు నుండి అలుగు పారి పెద్దమందడి చెరువులోకి వస్తున్న సాగునీటికి నేరెళ్ల వంపు సమీపంలో చిన్న చెక్ డ్యామ్ ను నిర్మించడం వల్ల దాదాపు 70 మందికి రైతులకు చెందిన చెందిన పెద్దమందడి. దొడగుంటపల్లి గ్రామాలకు చెందిన రైతుల కు 30 ఎకరాల బీడు భూములకు సాగునీరు వసతి ఏర్పడింది. వంపు సమీపంలో బోర్ల కింద సాగు చేస్తున్న మరో 30 ఎకరాలు పరోక్షంగా సాగుకు నోచుకున్నాయి... గతంలో ఇక్కడి రైతులు ఇసుక సంచుల తో నీటిని నిలిపే ప్రయత్నం చేసినప్పటికీ రైతుల ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఎన్ఆర్ఈజీఎస్ లో పెద్దమందడి టిఏ కం ఈ సి (టెక్నికల్ కం అసిస్టెంట్. ఇంజనీరింగ్ కన్సల్టెంట్) గా పనిచేస్తున్న కె సత్తన్న దృష్టికి రైతులు తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ఆయన అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి 4 లక్షల 59 వేల రూపాయల నిధులతో నేరెళ్ల వంపులో చెక్ డ్యామ్ ను నిర్మించారు . గత ఏడాది నిర్మించిన ఈ చెక్ డాం వల్ల దాదాపు 30 ఎకరాల్లో రైతులు వరి పంటలు సాగు చేశారు అలాగే నేరెళ్ల పంపు సమీపంలోని వ్యవసాయ బోరు బావుల లో భూగర్భ జలాలు వృద్ధి చెంది మరో 30 ఎకరాలు పరోక్షంగా సాగుకు నోచుకున్నాయి. టి ఏ సత్యన్నా కృషివల్లే ఇదంతా సాధ్యమైందని భావించిన రైతులు శుక్రవారం నేరెళ్ల వంపు దగ్గర కు సత్యన్నను తీసుకెళ్లి చెక్ డాం లో నిలిచిన సాగునీటిని చూపించారు. అలాగే ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి సత్యన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే పనులను అధికారులు చేయడం వల్ల ప్రజలు రైతులు అధికారులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారు అని దానికి సత్తన్న పనితీరు ఆయన సన్మానం ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.. అయితే ఇటీవలే సత్యన్నా పెద్దమందడి మండలం నుండి ఖిల్లా గణపురం మండలానికి టిఏ.కం ఈసి గా బదిలీ అయ్యారు.

## అరకొరగా మిషన్ భగీరథ మంచినీరు సరఫరా : వేసవిలో ప్రజలకు మంచినీటి దాహార్తిని తీర్చాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలో మిషన్ భగీరథ పథకం ద్వారా పంపిణీ చేసే మంచినీరు సక్రమంగా సరఫరా చేయడం లేదని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మిషన్ భగీరథ పథకం ఎస్ ఈ. కొల్లు వెంకటరమణ కు వినతి పత్రాన్ని సమర్పించారు. అమరచింత పట్టణంలోని మిషన్ భగీరథ పంప్ హౌస్ ను పరిశీలించడానికి విచ్చేసిన కొల్లు వెంకటరమణ తో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గోపి మాట్లాడుతూ గత ఏడేళ్ల కిందట అమరచింత పట్టణంలో మిషన్ భగీరథ పథకం ద్వారా వేసిన పైపులైను ద్వారా ప్రజలకు అందించే మంచినీరు 10 వార్డులలో అరకొరగా మంచి నీటిని వదులుతున్నారని వివరించారు. పట్టణంలో 20వేలకు పైగా జనాభా ఉందని, వేసవికాలంలో మంచినీటికి ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఎండాకాలంలో భూగర్భ జలాలు ఇంకిపోవడంతో బోర్లు అంతంత మాత్రమే పనిచేస్తున్నావని తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వారా రామన్ పాడు ప్రాజెక్టు ఎర్రగట్టు నుండి నీటి సరఫరా అయ్యే క్రమంలో ఆత్మకూర్, ఖానాపూర్, సింగంపేట, మస్తీపూర్ గ్రామాలకు కూడా ఏమాత్రం మంచినీరు అందడం లేదని ఎస్ ఈ కి విన్నవించారు. చీటికిమాటికి ఎర్రగుట్ట దగ్గర మిషన్ భగీరథ పైపులైను రిపేరింగ్ అవుచున్నదని, దానివల్ల ప్రజలకు మంచినీటి సరఫరా సక్రమంగా పంపిణీ చేయడం లేదని తెలిపారు. పట్టణంలోని భగత్ సింగ్ విగ్రహం దగ్గర ఉన్న మిషన్ భగీరథ మంచినీటి సంపు హౌజ్ కు మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు సక్రమంగా మంచినీటిని పంపిణీ చేసేటట్లు ఏర్పాట్లు చేయాలని గోపి కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఆర్ ఎం రమేష్, ఎస్. రాజు, మిషన్ భగీరథ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాద సంఘం ఎన్నికలు

- అధ్యక్షుడిగా అనంతరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్ రావు
- జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన నూతన కార్యవర్గం



**మహబూబ్‌నగర్ టౌన్, మేజర్ న్యూస్ :** మహబూబ్‌నగర్ న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు శుక్రవారం సజావుగా ముగిశాయి ప్రధాన ఎన్నికల అధికారి కొండయ్య నేతృత్వంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది ఈ క్రమంలో మొత్తం 424 మంది ఓటర్లు ఉండగా అందులో 379 మంది వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు నాలుగు గంటల అనంతరం ఫలితాల లెక్కింపు ప్రక్రియ కొనసాగింది ఎన్నికల ఫలితాలను ఎన్నికల అధికారి విడుదల చేశారు గెలుపొందిన వారికి నియామక పత్రాలను అందజేశారు గెలుపొందిన వారి ఓట్ల వివరాలు మీ కింది విధంగా ఉన్నాయి అధ్యక్ష పదవికి అనంతరెడ్డి నరేందర్ గౌడ్ లు పోటీలో ఉన్నారు వీరిలో అనంతరెడ్డి నరేంద్ర గౌడ్ పై 87 కోట్ల మెజారిటీతో గెలిపించారు ఆయనకు మొత్తం 231 ఓట్లు రాగా ప్రతిదికి 14 నాలుగు ఓట్లు నమోదయ్యాయి ప్రధాన కార్యదర్శి పదవి నరసింహారెడ్డి శ్రీధర్ రావు విల్సన్ల మధ్య పోటీ కొనసాగింది ఇందులో నరసింహారెడ్డికి 123 ఓట్లు రాగా శ్రీధర్ రావుకు 163 ఓట్లు వచ్చాయి వీరిద్దరి మధ్య నలభై ఓట్ల మెజారిటీతో శ్రీధర్ రావు ప్రధాన కార్యదర్శిగా గెలుపొందారు అలాగే సంయుక్త కార్యదర్శి పదవికి అశోక్ గౌడ్ నాగోజీలు కోటి పడ్డారు వీరిలో అశోక్ గౌడ్కు 151 ఓట్లు రాగా నాగోజికి 224 ఓట్లు తో గెలుపొందారు వీరిద్దరి మధ్య 73 ఓట్ల ఆదిత్యతో నాగోజి గెలుపొందారు ఉపాధ్యక్ష పదవి వెంకటయ్య కోశాధికారి వెంకట్రావు లైబ్రేరియన్ రాజులు తోపాటు పదిమంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు గెలుపొందిన వారికి సహచర సీనియర్ జూనియర్ న్యాయవాదులు మిఠాయి తినిపించి అభినందనలు తెలిపారు అదేవిధంగా బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు ఎన్నికల అధికారి కొండయ్యకు సహాయకులుగా న్యాయవాది విశ్వేశ్వర్ ఉత్తమ్ కుమార్లు వ్యవహరించారు ఈ నేపథ్యంలో గెలుపొందిన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి సంయుక్త న్యాయవాదులందరూ ముకుముడిగా అభినందనలు తెలియజేశారు నూతన కార్యవర్గం అందరూ కలిసి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డిని కలిశారు ఈ సందర్భంగా ఆయన వారికి అభినందనలు తెలియజేశారు.

## బాధితునికి ఫోన్ అప్పగింత




**గోపాలపేట మేజర్ న్యూస్ :** పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను సి ఈ ఐ ఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి బాధితునికి అప్పగించినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి మండల కేంద్రానికి చెందిన మధుగాని శీను తన సెల్ ఫోన్ ను 27 సెప్టెంబర్ 20 23 రోజున సెల్ ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని సి ఈ ఐ ఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్ గుర్తించి శుక్రవారం రోజు బాధితునికి అందజేసినట్లు ఎస్సై తెలిపారు.

## పాలెంలో ఘోర రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి పలువురికి గాయాలు





**బిజినపల్లి మేజర్ న్యూస్ :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నాగర్కర్నూల్ లోని తమ బంధువుల ఇంటికి వెళుతున్న క్రమంలో కారు అదుపుతప్పి బోల్తా పడి ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పాలెం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నజీర్ 40 అనే వ్యక్తి తన భార్య పిల్లలతో కలిసి శుక్రవారం ఉదయం హైదరాబాదు నుండి నాగర్ కర్నూల్ కు తమ మారుతి సుజుకి కారులో వెళుతుండగా బిజినపల్లి పాలెం మధ్యలో కారు అదుపుతప్పి బోల్తా పడి కరెంటు స్తంభానికి బలంగా ఢీకొట్టడంతో నజీర్ అక్కడికక్కడే మృతి చెందాడు అతని భార్య పిల్లలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు గమనించిన స్థానికులు 108 సమాచారం ఇచ్చి ఆసుపత్రికి తరలించారు తలకు బలమైన గాయం కావడంతో నజీర్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

### అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పై కేసు నమోదు హెడ్ కానిస్టేబుల్ నారాయణ



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పై కేసు నమోదు చేసినట్లు తెలకపల్లి హెడ్ కానిస్టేబుల్ నారాయణ శుక్రవారం తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం, తెలకపల్లి మండల పరిధిలోని నడిగడ్డ గ్రామ శివారులో గల దుందుభి వాగు నుండి ఎలాంటి ప్రభుత్వాలు మతులు లేకుండా దొంగతనంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ . టీ జి 32 ఏ 0200, ట్రాలీ కి ఎలాంటి నెంబర్ లేదు అట్టి ట్రాక్టర్ ను శుక్రవారం తెల్లవారుజామున అందాజ 06:00గంటలకు తాళ్లపల్లి గ్రామ సమీపంలో పట్టుకొని దాని డ్రైవర్ నడిగడ్డ గ్రామానికి చెందిన కనకల. జంగయ్య తండ్రి శ్రీశైలం అని తెలువగా అట్టి ట్రాక్టర్ ను తెలకపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి బ్లూ కోల్ట్ పోలీస్ కానిస్టేబుల్ శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

## ఒక వ్యక్తి అదృశ్యం కేసు నమోదు హెడ్ కానిస్టేబుల్ పరుశరాములు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బొపల్లి గ్రామానికి చెందిన అల్వాల రామస్వామి తండ్రి లేట్ చంద్రయ్య వయస్సు: 43 సంవత్సరాలు, కులం. ఎస్ సి మాదిగ, వృత్తి వ్యవసాయం అను వ్యక్తి గత కొద్దికాలం నుంచి బాగా త్రాగుడుకు బానిసై ఇంట్లో పిల్లల్ని సంసారాన్ని పట్టించుకోకుండా ఉంటే ఎన్నోసార్లు పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడే సర్ది చెప్పినా తన ప్రవర్తన మార్చుకోకుండా అలాగే తాగుతూ తిరుగుతుండగా అందుకు అతని భార్య తేది మార్చి 24న రాత్రి 10 గంటలకు ప్రతిరోజు మద్యం తాగి తిరిగితే సంసారం ఎలా గడుస్తుంది అని అడగగా ఆమెతో గొడవ పెట్టుకొనిమరుసటి రోజు తేదీ. 25 న నాడు తెల్లవారుజామున అందాజ 4:00గంటలకు ఇంట్లో కనిపించకుండా పోయినాడు. అని చుట్టుపక్కల,బంధువులు వద్ద స్నేహితుల వద్ద విచారించిన ఎలాంటి ఆచూకీ లభించలేదు అతను ఎత్తు 4.5 చామన చాయ రంగు కలిగి ఉన్నాడని అతని భార్య అల్వాల నాగేంద్రమ్మ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేయడమైనట్లు హెడ్ కానిస్టేబుల్ పరిసరాములు తెలిపారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి సకాలంలో రేషన్ బియ్యం అందజేయాలి



**బిజినపల్లి మేజర్న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్నటువంటి పేదలకు రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ప్రజలకు అందుబాటులో ఉండి సకాలంలో రేషన్ బియ్యం అందజేయాలని డిప్యూటీ తాసిల్దార్ రవికుమార్ రేషన్ డీలర్లకు సూచించారు శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్లకు సమావేశం నిర్వహించి సన్న బియ్యం పంపిణీ పై పలు సూచనలు సలహాలు చేశారు రేషన్ డీలర్లు బాధ్యతాయుతంగా వారి విధులను నిర్వహించాలని ఎక్కడ ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ బాలరాజు రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఫాదిక్ పాషా రేషన్ డీలర్ల సంఘం మండలాధ్యక్షులు శంకర్ మహేష్ గోవిందు వేణుగోపాలు జానకి వరలక్ష్మి భాస్కర్ పరుశురాములు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ కమిటీ జిల్లా కమిటీ ఎన్నిక



**గోపాలపేట మేజర్ న్యూస్ :** బహుజన్ సమాజ్ పార్టీ వనపర్తి అసెంబ్లీ నూతన కమిటీ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు రాష్ట్ర ఈసీ మెంబర్ గణపురం కృష్ణ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు జిల్లా అధ్యక్షులు గూడెం ఎల్ల స్వామి బీఎస్పీ ఇన్చార్జిగా మండ్ల మైబుస్ అధ్యక్షులుగా దండు రాజు ఉపాధ్యక్షులుగా బంకల అజయ్ ప్రధాన కార్యదర్శిగా గుడిసె రాంబాబు కార్యదర్శిగా పానుగంటి శంకర్ కోశాధికారిగా మన్యం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులుగువ్వల బాలరాజు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోని ప్రతాపరుద్రుని తండాకి చెందిన బాలు కొద్ది రోజుల క్రితం మరణించిన విషయం తలుచుకున్న బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు శుక్రవారం వారి స్వగ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, భరోసా కల్పించారు.

## హెూటల్లో చోరీ

**గోపాలపేట మేజర్న్యూస్:** బుద్దారం గండి ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ఉన్న గురుకుల పాఠశాల గేటు దగ్గర హెూటల్లో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఐదు లీటర్ల పెట్రోలు 8500 సెల్ ఫోను చోరీకి పాల్పడినట్లు బాధితుడు కావాలి శీనుఫిర్యాదు చేసినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి పాఠశాల గేటు దగ్గర కావాలి శీను చిన్న హెూటల్ ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తూ ఉండేవాడు రోజు మాదిరి హెూటల్ వ్యాపారం చేసుకుని రాత్రి హెూటల్ బంద్ చేసి తిరిగి తెల్లవారుజామున ఉదయం 6 గంటలకు షాప్ తెరవగా అందులో ఉన్న వస్తువులు ఐదు లీటర్లు పెట్రోలు రు 8500 నగదు సెల్ఫోన్ ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఈద్గాలో పరిసరాల పరిశుభ్రత



**అమరచింత, మేజర్ న్యూస్:** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అమరచింత పట్టణంలోని ఈద్గా దగ్గర పరిసరాల పరిశుభ్రతను చేశారు. ఈద్గా సమీపంలో ఉన్న చెత్త చెదారం తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. రంజాన్ (ఈద్ – ఉల్–ఫితర్) సందర్భంగా ముస్లిం యువత కోరిక మేరకు మున్సిపల్ కమిషనర్ రవిబాబు ఆధ్వర్యంలో పట్టణంలోని ఈద్గా, మసీదుల దగ్గర పరిసరాలను పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.

### బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా అనంత రెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ బార్ అసోసియేషన్ కు శుక్రవారం జరిగిన ఎన్ని కల్లో అధ్యక్ష కార్యదర్శులుగా అనంత రెడ్డి, శ్రీధర్ రావు, సహాయ కార్యదర్శిగా కే. నాగోజీ, ఉపాధ్యక్షులుగా వెంకటయ్య, కోశాధికారిగా కే. వెంకట్రావు లు ఎన్నికయ్యారు. లైబ్రరీ సెక్రటరీ గా బీ. రాజు,సభ్యులు గా శ్రీనివాస్, వినోద్ కుమార్,ఉమా శంకర్ అగర్వాల్,సాయి ప్రసాద్ రెడ్డి, రమేష్,శివానంద్,ఇలియాస్ హుస్సేన్, రాఘవేందర్,కృష్ణ దత్,సామెల్ రాజు ఎన్నికయ్యారు. నూతన అధ్యక్ష కార్యదర్శులతో పాటు కమిటీ సభ్యులను న్యాయవాదులు పూలమాలలు శాలువా లతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్బంగా బాణ సంచా పేల్చి, స్వీట్లు పంచి పెట్టి ఆనందం పంచుకున్నారు. న్యాయ వాదుల సమస్యలను పరిస్కారం చేసేందుకు కలిసి కట్టుగా పని చేస్తామని నూతన అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ సభ్యులు తెలిపారు.

## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మౌన నిరసన



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ పిలుపు మేరకు వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం నమాజ్ తర్వాత బ్లాక్ బ్యాచ్ ధరించి ముస్లింలందరూ మౌన నిరసన చేపట్టినారు. ఆల్ ఇండియా లేవల్ లో ముస్లిం పర్సనల్ లా బోర్డ్ రంజాన్ చివరి శుక్రవారం జుమ్మతుల్ విధ వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పిలుపు ఇవ్వగా అల్ ఫైజ్ వెల్ఫేర్సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం రైల్వే స్టేషన్ సమీపంలోని మజీద్ వద్ద ప్రార్థనలకు వచ్చిన ముస్లింలందరి చేతికి నల్ల బ్యాచ్ లు కట్టి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ మౌలానా గులాం మొహమ్మద్ , ఆర్టీసీ రిటైర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రహమాన్ సోఫీ, అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా , కార్యదర్శి మొహమ్మద్ యాకూబ్, నాయకులు మొహమ్మద్ షబ్బీర్ మాజీ వైస్ చైర్మన్, ముర్తుంబిల్ మాజీ కౌన్సిలర్,అవేజ్ నాయకుడు , మౌలానా ముబారక్, ముజాహిద్, మొహమ్మద్ భాయ్, నదీమ్, మహబూబ్ అలీతో పాటు భారీ సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

## కేంద్రం బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల నిరసన.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకంగా బిల్లు తేవడానికి నిరసిస్తూ శుక్రవారం అచ్చంపేట పట్టణంలో ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసన వ్యక్తం చేశారు. రంజాన్ మాసం చివరి శుక్రవారం రోజున నమాజ్ ముగించుకున్న అనంతరం మజీద్ వద్ద పెద్ద సంఖ్యలో చేరి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కేంద్ర ప్రభుత్వం వర్క్ బోర్డ్ కు వ్యతిరేకంగా బిల్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

## తోఫా అందజేసిన చించోడ్ అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** ఖానాపూర్ గ్రామంలో రంజాన్ తోఫా చిరు కానుక అందజేసిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.సొంత ఖర్చులతో పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా అభిమన్యు రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామ ముస్లిం సోదరిసోదరి మణులు.పవిత్ర రంజాన్ పండుగ ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని ఆయన తెలిపారు.రాబోయే రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులందరూ శాంతి సౌభాగ్యాలతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు.

## కోస్గి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా గందే ఓంప్రకాశ్ ఎన్నిక



**కోస్గి మేజర్‌న్యూస్:** కోస్గిబార్ అసోషియేషన్ నూతన అధ్యక్షులుగా గందే ఓంప్రకాష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకునట్లు ఎన్నికల అధికారి వివిన్ గౌడ్ తెలిపారు.శుక్రవారం స్థానిక మున్సిఫ్ కోర్ట్ ఆవరణలో జరిగిన బార్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో నూతన అధ్యక్షుడిగా ఓంప్రకాశ్ తో పాటు ప్రధాన కార్యదర్శి గా శకనప్ప, కార్యదర్శి గా రాజలింగం, కోశాధికారిగా రాజు రెడ్డి, స్పోర్ట్స్ ఇంఛార్జిగా తాజ్ ఖాన్,సంతోష్, గ్రంథాలయ ఇంఛార్జిగా భీమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి వివిన్ గౌడ్ తెలిపారు. అనంతరం అధ్యక్షుడిగా ఎన్నికైన ఓంప్రకాశ్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలపై పోరాటం చేస్తానని, వారి సమస్యల సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.అనంతరం న్యాయవాదులు పూల మలలతో ఆయాననుc సన్మానించారు.ఈ కార్యక్రమం లో సినియర్ న్యాయవాది బడుగు ప్రభాకర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## కళ్యాణ మండపంకు 51116 రూపాయలు విరాళం



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం కళ్యాణమండపం నిర్మాణం కొరకు శుక్రవారం మాగనూరు మండల కేంద్రానికి చెందిన కంసాలి బ్రహ్మయ్య చారి తనయుడు సువర్ణ వెంకటేష్ చారి దంపతులు 51116 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ యొక్క విరాళాన్ని దేవాలయ కమిటీ సభ్యులకు వాకిటి వాబయ్య, ఆంజనేయులు గడ్డం నరేష్, లకు అందజేశారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటాం - ఎస్ఐ విక్రమ్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఎస్ఐ విక్రమ్ వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లకు తల్లిదండ్రులు, వాహనాలు ఇచ్చిన,మైనర్లు వాహనాలు నడుపుతూ కనిపించిన కఠిన చర్యలు తీసుకుంటామని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం,ర్యాష్ డ్రైవింగ్ చేసిన ప్రజలకు ఇబ్బందులు కలిగేలా వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని,వాహనదారులు హెల్మెట్ తో పాటు సరియైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, వాహనాలకు నంబర్ ప్లేట్ కూడా ఉండాలని,నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపిన వాహనం సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండల పరిధిలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నియమనిబంధనలు పాటించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నవాబుపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కారుకొండ భూపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షులు నీలకంఠ,కొల్లి నరసింహులు, సిర్పసత్యం, దేవని ఆనంద్ పోమాల నరేష్, ఎరుకలి రాము, బంక ఆంజనేయులు, రాజశేఖర్, నర్సింలు,మండల కేంద్రానికి చెందిన ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్ సిబ్బంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సన్మానం



**కోస్గి మేజర్ న్యూస్:** తెలంగాణ జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన బొప్పల్లివెంకటేష్ యాదవ్ ను జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.శుక్రవారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనను ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ యాదవ కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గొల్ల నరసింహులు మాట్లాడుతూ గొల్ల కురుమలు ఎదురుకొంటున్న సమస్యలపై అందరూ పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. వెనుకబడిన ప్రాంతమైన కోస్గి మండలం తొగపూర్ గ్రామానికి చెందిన వెంకటేష్ యాదవ్ కు రాష్ట్ర స్థాయిలో పదవి లభించడం శుభపరిణామమన్నారు .ఈసందర్భంగా యాదవ సంఘం నాయకులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పీరంపల్లి శ్రీనివాస్ యాదవ్, కోస్గి మండల అధ్యక్షుడు గంటల రమేష్ యాదవ్, మండల యాదవ సంఘం నాయకుడు మోహన్ యాదవ్,జిల్లా యాదవ సంఘం నాయకుడు ముష్టి భాస్కర్ యాదవ్ కోస్గి మండల యాదవ, సంఘం నాయకుడు గుర్రం హనుమంతు యాదవ్, బోగారం వెంకట్రాములు, ముంగిమల మైపాల్ యాదవ్, బొల్లంపల్లి కొండప్ప యాదవ్, మల్లప్ప యాదవ్, చంద్రవంచ రమేష్ యాదవ్, జింకల శ్రీనివాస్ యాదవ్, నారాయణపేట యాదవ సంఘం నాయకులు బాలరాజ్ యాదవ్, అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పశువుల సంత వేలం

**కోస్గి మేజర్ న్యూస్ :** గురువారం కోస్గి పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పశువుల సంత వేలం పాటలో ప్రభుత్వం నిర్ణయించిన ధర రాకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పశువుల సంత,తైబజార్ వేలం పాటలను నిలిపివేయడం జరిగిందని,తిరిగి జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం వేలం పాటను నిర్వహించనున్నట్లు కోస్గి మున్సిపల్ కమిషనర్ నాగరాజు శుక్రవారం తెలిపారు.శనివారం ఉదయం 10:30గంటలకు కోస్గి మున్సిపల్ కార్యాలయంలో పశువుల సంత,తైబజార్ ల వేలం తిరిగి నిర్వహించనున్నట్లు దరఖాస్తు దారులు సకాలంలో కార్యాలయానికి చేరుకోవాలని కోరారు.

## బార్ అధ్యక్ష, ఉపాధ్యక్షులకు ఘన సన్మానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట బార్ అసోసియేషన్ అధ్యక్షు డుగా దామోదర్ గౌడ్, ఉపా ధ్యక్షుడు నందు నామాజీ వరుసగా 5వ సారి ఎన్నిక కావడం పట్ల శుక్రవారం వి ఎచ్ పి జిల్లా అధ్యక్షుడు డాక్ట ర్ రాంబాబు ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మా నించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాంబాబు మాట్లాడు తూ ఏక ధాటిగా 5 సార్లు బార్ అసోసియేషన్ అధ్య క్షుడు,ఉపాధ్యక్షులుగా దామోదర్ గౌడ్,నందు నామాజీ ఎన్నిక కావడం న్యాయ వాదు లకు వారి పట్ల ఉన్న నమ్మ కానికి అద్దం పడుతుం దన్నా రు.వారికిశు భాకాంక్షలు,అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవా దులు కర్మన్న గౌడ్,రామచంద్ర య్య, భిం రెడ్డి,ప్రవీణ్ నామా జీ,విజయభాస్కర్,శ్రీకాంత్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనలను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**మద్దూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి మద్దూరు మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం హైద్రాబాద్ ముఖ్య మంత్రి నివాసంలో కలిశారు పలు అభివృద్ధి పనులపై చర్చించారు అనంతరం రెనివట్ల గ్రామ శివారులో 196 సర్వేనెంబర్ లో ప్రభుత్వ భూమి ఉందని ఆ భూమిలో అగ్రికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు అదే విధంగా కొత్తపల్లి మండల నిడ్జింత గ్రామంలో 178 సర్వే నెంబర్లు 4ఎకరాల భూమి అందుబాటులో ఉందని ప్రభుత్వ హాస్పిటల్, బిసి బాలుర వసతి గృహం మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు అదేవిధంగా వివిధ భవనాలు కూడా మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నీ కోరారు, నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు నివేదిక అందజేశారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కాముని గడ్డకాలనీకి చెందిన ఆఫీజా(53) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా నాయకులు అందజేశారు గ్రామానికి చెందిన ఎండి మక్బూల్ భార్య ఆఫీజా మృతి చెందడంతో ఈ విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఆర్టీఐ చైర్మన్ కొంకి రమేష్ కే వెంకటయ్య శేఖర్ మేస్త్రి బాలయ్య కొంకలి కృష్ణయ్య తెలుగు బాలయ్య కవెల రాములు కొంకలి వెంకటేష్ నాగరాజు కొంకలి మల్లేష్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నర్సింగాయపల్లి గ్రామానికి చెందిన దేవర్ల కిష్టయ్య (60) రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదు ఉస్మానియా ఆసుపత్రిలోలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఎలా ఉన్నాయి గ్రామానికి చెందిన దేవర్ల కిష్టయ్య ఈ నెల25వ తేదీన తన సొంత పని మీద శ్రీనివాసపురం గ్రామానికి మోటార్ సైకిల్ పై వెళ్లి తిరుగు ప్రయాణమై వస్తుండగా ప్రమాదవశాత్తు డిగ్రీ కళాశాల సమీపంలో అతి జాగ్రత్తగా వాహనం నడిపి మోటార్ సైకిల్ నుంచి అదుపుతప్పి రోడ్డు పక్కన కిందకు పడడంతో తలకు బలమైన గాయాలు కాగా వనపర్తి ప్రభుత్వాసుపత్రి తరలించగా పరిస్థితి విషయమేంచడంతో హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు భార్య దేవర్ల ఈదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## చేపల వేటకు వెళ్లి జాలరు మృతి



**అమరచింత, మేజర్ న్యూస్:** చేపల వేటకు వెళ్లి ఓ మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం అమరచింత మండలం నందిమల్ల గ్రామంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం నందిమల్ల గ్రామానికి చెందిన నాగరాజు (28) ఆరోజు ఉదయం గ్రామం సమీపంలో ఉన్న కూర చెరువులో చేపలు పట్టడానికి వెళ్ళాడని, ఈ క్రమంలో చేపలు పట్టే వల అతని కాళ్లకు చుట్టుకోవడంతో చెరువు నీటిలో మునిగిపోయాడని స్థానికుల ద్వారా తెలిసింది. గ్రామస్తులు తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నాటు పడవతో గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని వెలికి తీసారని తెలిపారు. మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక రవాణా
## కేసు నమోదు చేసిన ఎస్ ఐ : పి రాజు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రోజు సాయంత్రం అందాజా 05:00 గంటలకు దామరగిద్ద పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుండగా దామరగిద్ద పి. హెచ్.సి మలుపు దగ్గర ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేని ఇసుకలోడుతో గల టిప్పర్ వస్తుండగా దాన్ని అదుపులోకి తీసుకొని దామరగిద్ద ఎస్సై పి రాజు కేసు నమోదు చేసి అట్టి టిప్పర్ యొక్క ఓనర్ రమేష్ ను మరియు టిప్పర్ డ్రైవర్ అయిన వెంకటేష్ ను మరియు అట్టి టిప్పర్ నంబర్ %ు+ 38 ు% 2277 అదుపులోకి తీసుకున్నాడు. దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ పి రాజు పేర్కొన్నారు.

## ఎస్సీ యాక్షన్ ప్లాన్ క్రింద
## బోర్లకు దరఖాస్తులు



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని ఆయా గ్రామ రైతులు ఎస్సీ యాక్షన్ ప్లాన్ కింద ఐదు ఎకరాల లోపు భూమిగల ఎస్సీ రైతులు వారి పొలాలలో బోర్వెల్ వేయించుటకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి ఒక శు క్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారులు పట్టాదారు పాసుపుస్తకం, రేషన్ కార్డులు, ఆధార్, పాన్ కార్డు, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలతో ఏప్రిల్ 2 లోపు ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఇట్టి అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

# మాగనూరు ఘటనకు కారణం మాజీ ఎమ్మెల్యేనే

**- గత ప్రభుత్వ హాయంలో ఫుడ్ పాయిజనింగ్ జరిగినా వంట ఏజెన్సీని రద్దు చేయలేదు**

**- గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కాగితాలకే పరిమితం**



**మక్తల్ మేజర్ న్యూస్ :** మాగనూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పై మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాగనూర్ ఫుడ్ పాయిజన్ ఘటనకు మూల కారణం మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అని, గత ప్రభుత్వ హయాంలోనే ఫుడ్ పాయిజనింగ్ జరిగినా అప్పుడే వంట కాంట్రాక్ట్ వ్యక్తులపై చర్యలు తీసుకోలేదని, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అప్పుడే సదరు కాంట్రాక్టర్ ను తొలగించాలని నిరసన తెలిపినట్టు కాంగ్రెస్ నేతలు తెలిపారు. అప్పుడే చర్యలు తీసుకుని ఉంటే మరోసారి ఫుడ్ పాయిజనింగ్ పునరావృతం అయ్యేది కాదని అన్నారు. ఫుడ్ పాయిజన్ ఘటనపై ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆగమేఘాల మీద స్పందించి విద్యార్థులను ఆసుపత్రికి తరలించి సరైన చికిత్స అందించారని, ఈ ఘటనను రాజకీయం చేయడం మానుకోవాలని సూచించారు. ఇక అభివృద్ధి విషయానికి వస్తే గత 20 ఏళ్ల కాలంలో ఎలాంటి అభివృద్ధి జరగనందునే స్థానికుడైన వాకిటి శ్రీహరిని ప్రజలు ఎమ్మెల్యేగా పట్టం కట్టారని అన్నారు. గతంలో అభివృద్ధి కేవలం కాగితాలకే పరిమితమైందని, వారి హయాంలో ఎందుకు సంగంబండ బండరాయి పగలగొట్టలేదని, వంద పడకల ఆసుపత్రి ఎందుకు నిర్మించలేదని, మక్తల్ లో కోర్టు ఎందుకు ప్రారంభం కాలేకపోయిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాగితాలకే పరిమితమైన అభివృద్ధిని తాము పట్టాలెక్కిస్తున్నామని, గత ప్రభుత్వంలో చేసినట్టుగా కేవలం శంకుస్థాపనకే పరిమితం కాబోమని, అన్నింటినీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. గత 20 ఏళ్లుగా వారికి నర్వలో జూనియర్ కాలేజీ ప్రారంభించాలని ఎందుకు అనిపించలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నర్వ జూనియర్ కాలేజీ అనుమతులు వచ్చి త్వరలో ప్రారంభం కానుందని తెలిపారు. డయాలసిస్ సెంటర్ సైతం రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అందుబాటులోకి వచ్చినా మక్తల్ లో మాత్రం ఏర్పాటు కాలేదని, కాంగ్రెస్ పాలనలోనే మక్తల్ లో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించుకున్నామని, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటులో జాప్యం జరిగిందని కేవలం 15 రోజుల్లో అన్ని పూర్తి చేసి డయాలసిస్ సెంటర్ సేవలను మక్తల్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని భరోసా ఇచ్చారు. ఇక మాగనూరు మండలం అచ్చంపేట, కృష్ణ మండలం గురజాల్ ఇలాంటి ఎన్నో గ్రామాలకు గత 20 ఏళ్లలో కనీసం బీటీ రోడ్లు వేయలేకపోయారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా గ్రామాలకు బీటీ రోడ్లు అనుమతులు వచ్చి వారికి రవాణా సౌకర్యం సాలభ్యం గా మారుతోందని అన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన నిలువురాళ్లకు యునెస్కో గుర్తింపు దిశగా మంత్రి జూపల్లిని తీసుకువచ్చి ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చర్యలు చేపడుతున్నారని ప్రశంసించారు. త్వరలోనే అన్ని మండలాలకు సబ్ స్టేషన్లు మంజూరు కానున్నాయని, ఎంతో కాలం నుంచి పెండింగ్లో ఉన్న నారాయణపేటకు రహదారి పనులు సైతం త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. కేవలం పద్నాలుగు నెలల్లోనే మూడు కోట్లకు పైగా సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన ఏకైక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అని, ఇంత తక్కువ కాలంలో గతంలో ఏ మేరకు నిధులు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి విషయంలో సహకరించాలని, కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయాలు చేయాలని, మక్తల్ ప్రాంత అభివృద్ధి కోసం ఎవరు సలహాలు సూచనలు ఇచ్చినా వాటిని ఎమ్మెల్యే స్వీకరిస్తారని తెలిపారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేపడుతున్న అభివృద్ధి పనులపై ఎవరైనా అవాకులు చవాకులు పేలితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండల అధ్యక్షులు గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ బోయ రవికుమార్, చంద్రకాంత్ గౌడ్, ఆనంద్ గౌడ్, గొల్లపల్లి నారాయణ, శివరాం రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాసులు, ఫయాజ్, నాయకులు వల్లంపల్లి లక్ష్మణ్, చిన్న నర్సిములు, మందుల నరేందర్, వాకిటి శ్యామ్, రవికుమార్, అశోక్ గౌడ్, శేఖర్, బహదూర్, రాములు, ఆనంద్, రాము, రత్న కుమార్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గా వద్ద ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ పట్టణం లోని ఈద్గా వద్ద ఏర్పాట్లను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు నిర్వహించుకునే ప్రత్యేక ప్రార్థనలకు ఎలాంటి ఆటంకం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని, తాగునీటి సౌకర్యం, వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని, చలువ పందిరి ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో ఘనంగా పవిత్ర రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహార్, నాయకులు సాదుల్లా, ఖాజా పాషా, రాషెద్ ఖాన్, ఇబ్రహీం ఖాద్రి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏనుకుంట ఆయకట్టు సమస్యలపై రైతులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు వినతి పత్రం అందజేసిన రైతులు

**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం కొత్తకోట మండలాల రైతులు ఏనుకుంట ఆయకట్టు సమస్యలపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సానుకూలంగా స్పందిస్తూ రైతులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాను అని తెలిపారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం చుట్టూ ప్రాజెక్టులు రిజర్వాయర్లు ఉన్న పంట పొలాలకు సాగునీళ్లు పారక, బోర్లు ఉన్న భూగర్భ జలాల ఇంకడంతో పంటలు ఎండిపోతు నష్టపోతున్నామని తెలిపారు. చిన్న సన్న కారు రైతుల గోస ఎవరికి చెప్పుకోవాలని తెలిపారు.సాగు నీటి కోసం 13 ఏళ్లుగా ఎదురుచూస్తూ బీడు భూములుగా మారుతూనే ఉన్నాయని తిరుమల మల్లన్నతో గోడు వెలివేసుకున్నారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలం,కొత్తకోట మండలం పరిధిలో భారీ నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ రాజీవ్ బీమా ఎత్తిపోతల పథకం లిఫ్ట్ -2 ఆమడబాకుల ఏనుకుంట రిజర్వాయర్ పరిధిలోని ఆయకట్టు పనులు కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో తేది 22/08/2005 సంవత్సరంలో నీటిపారుదల శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య,వనపర్తి ఎమ్మెల్యే డా”జి. చిన్నారెడ్డి భూమి పూజ చేశారు.7 సంవత్సరాలలో ఏనుకుంట రిజర్వాయర్ పనులు పూర్తి కావడంతో ఆనాటి రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,నీటిపారుదల శాఖ మంత్రి సుదర్శన్ రెడ్డి మరియు దేవరకద్ర ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి,వనపర్తి ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి రిజర్వాయర్ కు నీళ్లు విడుదల చేసి ప్రారంభోత్సవం చేశారని వారికి తెలియజేశారు.గత 13 సంవత్సరాల నాటినుండి నేటి వరకు ఆయకట్టు సాగునీటి కాలువలను అధికారులు పట్టించుకోకపోవడంతో వడ్డెవాట,తాండ,తీర్మాలయాపల్లి,ఆజ్జకొల్లు ఆయకట్టు పరిధిలోని దాదాపుగా 3 వేల ఎకరాల వరకు సిస్తూ సాగు అవుతుందని తెలిపారు.కాలువల ద్వారా నీళ్లు ముందుకు వెళ్లలేక పిచ్చిమొక్కలు,ముండ్లపొదలు, జమ్మూ,సిల్టు మరియు చెత్త చెదారం కాలువల విపరీతంగా పెరుకపోవడంతో చివరిదాకా నీళ్ళు పారక రైతులకు సాగునీరు అందక నానా అవస్థలు పడుతున్నామని సూచించారు.ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన రైతుల సమస్యలను అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకునే వారు దిక్కులేరని తెలిపారు.ఎనుకుంటా ఆయకట్టు కాలువలో నీళ్లు వస్తే తీర్మాలయాపల్లి అజ్జకొల్లు గ్రామాలకు పుష్పలంగా నీరు అందుతుంది.దయచేసి ఆయకట్టు పరిధిలోని సాగునీటి సమస్యలను పరిష్కరించాలని వేడుకుంటూ వినతి అందజేశారు.

## ఇండియన్ ఆర్మీకి ఎంపికైన యువకుడికి సన్మానం



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఇండియన్ ఆర్మీ అగ్ని వీర్ కు సంబంధించిన ఫలితాలు గురువారం వెలువడగా మండలంలోని ఖాన్ దోడ్డి గ్రామానికి చెందిన యువకుడు రమేష్ ఆర్మీ కి ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు ,గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు. శుక్రవారం బీజేపీ జిల్లా నాయకులు సోమశేఖర్ గౌడ్, మండల మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు, గ్రామస్తులు తల్లిదండ్రులు ఎర్ర నర్సమ్మ,తాయప్ప,కుమారుడు రమేష్ లకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆనంతరం యువకుడిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు జాతీయ భావాలను పెంచుకొని దేశ రక్షణలో భాగం కావాలని తెలిపారు. రైతు కుటుంబంలో పుట్టిన రమేష్ దేశ సరిహద్దుల్లో సైనిక సేవలు చేయడం ఒక లక్ష్యంతో ఆర్మీ లో ఉద్యోగం సాధించటంతో సంతోషం వ్యక్తం చేశారు. యువకులు రమేష్ ను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు,గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, చంద్రశేఖర్, బాల్రాజ్, ఆంజనేయులు ,రాజు, తాయప్ప, గ్రామస్తులు , యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జవానులుగా ఎంపికైన యువకులకు సన్మానం..



**కోస్గి మేజర్ న్యూస్:** భారత ఆర్మీ,నేవిలకు ఎంపికైన హనుమాన్ పల్లి గ్రామానికి చెందిన గోపాలకృష్ణ, శ్రీకాంత్ అనే యువకులను గ్రామానికి చెందిన బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ కోటకొండ రాము ఆధ్వర్యంలో సన్మానించారు.శుక్రవారం నాడు ఆర్మీ,నేవిలకు ఎన్నికైన ఇద్దరు యువకులను అభినందించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి యువకుడు దేశ రక్షణలో భాగం కావాలని,అందుకు ఆర్మీ,నేవిలు ప్రధానంగా ఉపయోగపడతాయని అన్నారు.యువత జాతీయ భావాలను పెంచుకొని దేశ అభివృద్ధిలో పలు పంచుకోవాలని అన్నారు.ప్రతి వ్యక్తి ఇద్దరు యువకులను ఆదర్శంగా తీసుకొని దేశభక్తితో దేశం కోసం పని చేయడానికి ముందుకు రావాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ సందర్భంగా చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మహిళ మోర్చా నాయకురాలు పద్మ, గ్రామ యువకులు రాజు ,మోహన్ , చంటి శివ,శశి ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకే కుటుంబంలో ఇద్దరుకు ఆర్మీ ఉద్యోగాలు



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని తాటికుంట గ్రామానికి చెందిన బోయ దుబ్బోని బాయి బుడ్డన్న కుమారుడు డి.బి సందీప్ కుమార్ బోయ దుబ్బోని బాయి ఆంజనేయులు కుమారుడు డిబి కుమార్ నాయుడు ఇద్దరు కూడా ఇండియన్ ఆర్మీ సోల్జర్ గా ఎంపికయ్యారు. తండ్రి వ్యవసాయ దారులైనప్పటికీ దేశ సేవకు మించిన సేవ లేదన్న సంకల్పంతో ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ కష్టపడి చదవమని ప్రోత్సహిస్తూ చెప్పిన వీరి అన్నగారైన దుబ్బోని బాయి ఆంజనేయులు సివిల్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు . వీరి స్ఫూర్తితో వీరి ప్రేరణతో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో దేశసేవ చేయాలన్న సంకల్పంతో కృషి పట్టుదలతో చదివి ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల దేశ సేవ చేసే భాగ్యం కలిగినందుకు మా అన్న, మా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఎంపికైనందుకు ఎంతో గర్వంగా ఉందిఅని. భవిష్యత్తులో కూడా వీరి ప్రేరణతో విధి నిర్వహణలో కూడా బాధ్యత యుక్తముగా పనిచేస్తామని. ఉద్యోగాలకు ఎంపికైనందుకు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు గ్రామ పెద్దలు అన్న డి.బి ఆంజనేయులు సివిల్ కానిస్టేబుల్ అభినందనలు తెలుపుతూ సన్మానం చేయడం జరిగింది.

# తమ్ముడు ప్రేమకు సహకరించాడని నేపంతో అన్నపై మారణాయుధాలతో దాడి

### - తీవ్ర గాయాలు, చికిత్సకై ఆసుపత్రికి తరలింపు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** ప్రేమ విషయంలో తమ్ముడికి సహకరించాడని నెపంతో యువతీ తరపు బంధువులు మారణ ఆయుధాలతో తో దాడి చేసిన ఘటనలో యువకుడికి తీవ్ర గాయాలు కాగా, చికిత్స కోసం ఆస్పత్రికి తరలించిన సంఘటన శుక్రవారం పెద్ద రాజమూర్ గ్రామంలో చోటు చేసుకుంది.. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.పెద్దరాజమూర్ కు చెందిన అరుణ్ కుమార్ కు రెండు సంవత్సరాల క్రితం మణికొండ కు చెందిన ఒక అమ్మాయితో వివాహం జరగగా, అనారోగ్య కారణాలతో ఏడాది క్రితం చనిపోయింది. 5 నెలల క్రితం గురకొండకు చెందిన మరో అమ్మాయితో ప్రేమాయణం నడుపుతూ ఇంటికి తీసుకొచ్చాడు. అతడి వేధింపులు తాళలేక తిరిగి వెళ్ళిపోయింది. ఇదిలా ఉండగా మూడు నెలల క్రితం గ్రామంలో అదే సామాజిక వర్గానికి చెందిన మరొక అమ్మాయిని ప్రేమ పేరుతో తీసుకెళ్లాడు. యువతి తల్లిదండ్రులు వారిని వెతికి పది రోజుల క్రితం గ్రామానికి తీసుకువచ్చి పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టారు యువకుడికి అంతకుముందే వివాహం జరగడంతో యువతీ తరపు వాళ్లు పెళ్లికి ఒప్పుకోలేదు. దీంతో చేసిన తప్పుకు యువతి కుటుంబానికి జరిమానా చెల్లించాలని యువకుడి కుటుంబానికి పెద్దలు సూచించారు. అయినాప్పటికీ మార్పు కనిపించకపోవడంతో శుక్రవారం యువతి కుటుంబానికి చెందిన బాబాయి మాధవులు, తండ్రి మైబు, తాత ఆంజనేయులు ముగ్గురు కలిసి కత్తులతో యువకుడు ఇంటి పైకి దాడికి వెళ్లారు. అక్కడ యువకుడి అన్న రవికుమార్ ఒక్కడే ఉండడంతో జరిగిన సంఘటనలో నీ పాత్ర కూడా ఉందని ఆరోపిస్తూ కత్తులతో అతడిపై దాడి చేశారు. ఈ ఘటనలో బాధితుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల నుండి సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితుని చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. కాగా సిఐ రామకృష్ణ, ఎస్ఐ నాగన్నలు పెద్దరాజామూర్ గ్రామానికి వెళ్లి జరిగిన సంఘటన గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ విషయంలో బాధితుడి భార్య భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

# రైతులపై పంజాబ్ పోలీసుల అనిచివేత సరైనది కాదు రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి: జబ్బార్



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా తెలంగాణ రైతు సంఘం (%ూ×ఖూ%)కమిటీ ఆధ్వర్యంలో పంజాబ్ రాష్ట్రంలో రైతులపై పోలీసుల లాటి చార్జీ అక్రమ అరెస్టులకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా (%ూఖవీ%) సమన్వయ కమిటీ పిలుపు మేరకు వనపర్తి మార్కెట్ కార్యాలయంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్ మాట్లాడుతూలి పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరించడం ద్వారా. బిజెపి ప్రభుత్వం రైతుల పోరాట ఫలితంగా, కనీస మద్దతు ధరలు ఇస్తామని, రాతపూర్వకగ హామీ ఇచ్చి నేటికీ నెరవేరకపోవడంతో పంజాబ్లో రైతులు రెండు రోజులపాటు నిరసనలు తెలియజేస్తే పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం రైతులను అక్రమంగా అరెస్టు చేసి, లాటి చార్జ్ చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రైతులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు 16 లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగింది. ఒక్క రైతు కూడా రుణమాఫీ చేయలేదు. ఇది కార్పొరేటులకు అనుకూలమైన ప్రభుత్వం, భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో పంజాబ్ రైతులు, పోరాటాలు నిర్వహిస్తున్న రైతులకు భారతదేశ వ్యాప్తంగా రైతులందరూ మద్దతు తెలుపాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, జిల్లా నాయకులు ఎం బాలస్వామి, రైతులు వెంకటయ్య, నాగయ్య, కృష్ణయ్య ,తిరుపతి ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజం - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. నారాయణపేట జిల్లా పరిషత్ కార్యాలయ డిప్యూటీ సీఈవో జ్యోతి పదవి విరమణ కార్యక్రమం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో శుక్రవారం ఎంతో ఆర్భాటంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై డిప్యూటీ సీఈవో జ్యోతి జిల్లాకు అందించిన సేవలను గుర్తు చేశారు. ప్రతీ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని, కానీ ఉద్యోగ పరంగా మనం ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయన్నారు. జ్యోతి తో కలిసి తాను గత 8 నెలల నుంచి పనిచేశానని, అయితే తాను ఇక్కడికి వచ్చిన కొత్తలో డి ఆర్ డి ఏ, డిపిఓ, జెడ్పి సీఈవో పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆయా ఇన్చార్జి బాధ్యతలను జ్యోతి సమర్థవంతంగా నిర్వహించిందని కలెక్టర్ కొనియాడారు. స్పెషల్ ఆఫీసర్ గా కూడా ఆమె ఎంతో నిబద్ధతతో పని చేసిందన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబానికి కూడా సమయం ఇవ్వాలని సూచించారు. ఎప్పుడూ ఇక్కడికి వచ్చినా కలిసి వెళ్లాలని చెప్పారు. ఈ పదవి విరమణ కార్యక్రమాన్ని వచ్చిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. గద్వాలలో తాము విద్యాభ్యాసం చేసే బాల్య దశలో జ్యోతి తో ఉన్న సన్నిహితాన్ని గుర్తు చేశారు. జ్యోతి తన కంటే ఒక సంవత్సరం సీనియర్ అని, అప్పట్లోనే ఆమె ఎంతో ధైర్యశాలి అని ఆయన తెలిపారు. ఎంతో కష్టపడి ఆమె జెడ్పీ సీఈవో స్థాయికి వెళ్లిందన్నారు. ఇంతకు ముందు గద్వాలలోనే పని చేయాలని తాను జ్యోతి అక్కను కోరినా.. నారాయణపేటను ఎంచుకొని ఇక్కడికి వచ్చిందన్నారు. అంతకు ముందు పలువురు జిల్లా అధికారులు, ఎంపిడివోలు, ఎంపివోలు, పంచాయతీ కార్యదర్శులు విధి నిర్వహణలో డిప్యూటీ సీఈవో తమకున్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. విధి నిర్వహణలో ఆమె చూపిన నిబద్ధత, చిత్తశుద్ధిని వారంతా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్. పి. చైర్మన్ లు వనజ, బండారు భాస్కర్, కలెక్టరేట్ ఏవో జయసుధ, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి , డిఆర్డిఓ మొగులప్ప, సిపిఓ యోగానంద్, డి ఎ వో జాన్ సుధాకర్, పి ఆర్ ఈ ఈ హీర్యా నాయక్, డీ ఈ ఓ గోవిందరాజులు, డి ఎల్ పి ఓ సుధాకర్ రెడ్డి, మిషన్ భగీరథ ఈ ఈ రంగారావు, డి పి ఆర్ ఓ ఎం .ఏ. రషీద్, బీసీ సంక్షేమ అధికారి అబ్దుల్ ఖలీల్, సాంఘిక సంక్షేమ అధికారి ఉమా పతి, ఎంపీడీవోలు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరామ నవిమి వేడుకలు ఘనంగా నిర్వహించాలి : విశ్వహిందూ పరిషత్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** కేంద్ర విశ్వహిందూ పరిషత్ సూచన ప్రకారం దేశవ్యాప్తం గా ఉగాది మార్చ్ 30వ తేదీ నుండి శ్రీ హనుమాన్ విజయోత్సవ దినం ఏప్రిల్ 12 వరకు శ్రీరామ ఉత్సవాలు జరపాలని నిర్ణయించారని నారాయణపేట జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రాంబాబు, కన్న శివకుమార్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మురళి భట్టాడ్ కడదాసు ప్రవీణ్ లు శుక్రవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా నారాయణపేట జిల్లా వ్యాప్తం గా వాడవాడలా శ్రీరామ ఉత్సవాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. అలాగే హనుమాన్ చాలీసా పారాయ ణం లో భాగంగా ఈనెల 29న అల్లా హరిజనవాడలోని ఆంజనేయ స్వామి దేవాల యంలో సాయంత్రం 7 గంట లకు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం ఉంటుందని హిందూ బంధువుల అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## సమస్యలను తెలుసుకునేందుకే మార్నింగ్ వాక్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే మార్నింగ్ వాక్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్‌లో భాగంగా 3వ వార్డు తిలక్ నగర్ కాలనీలో పర్యటించారు, కాలనీ వాసులు పలు సమస్యలను వివరించారు, కాలనీలో నీటి సమస్య చాలా ఉందని తెలపడంతో వెంటనే అధికారులతో మాట్లాడారు, అదే విధంగా ఇండ్ల మధ్యలో పారిశుధ్యం లోపించడంతో వెంటనే స్పందించి జేసీబీ సహాయంతో తొలగించాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుడుముల చంద్రకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, నాయకులు నాని యాదవ్, శ్రీకాంత్ కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## కొత్త పథకాలతో మోసాలకు కుట్ర

### - బిఆర్ఎస్ యువనేత డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మరోసారి మోసం చేసేందుకు కొత్త పథకాలను ప్రవేశపెట్టేందుకు కుట్రలు చేస్తుందని బిఆర్ఎస్ యువనేత డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి విరుచుక పడ్డారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం నర అవుతున్న ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. యువజన డిక్లరేషన్ ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు ప్రభుత్వ హామీలను ప్రకటనలకే పరిమితమయ్యాయని రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని మహిళలకు పోటీలు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు.యువ డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా ప్రతి ఒక్కరికి పది లక్షల రుణాలను చెల్లించాలని జాబు క్యాలెండర్ అమలు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై నియోజకవర్గంలో కొనసాగుతున్న అప్రజాస్మిక పాలనపై పోరాటాలకు వెనుకడుగు వేసేది లేదని అన్నారు ఈ సమావేశంలో అర్థం రవి లక్ష్మయ్య సుల్తాన్ విష్ణు దామోదర్ భీముడుఅహ్మద్ అర్జునయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన పోలీస్‌స్టేషన్‌ను జిల్లా డిఎస్పి వెంకటేశ్వర్లు తనిఖీ నిర్వహించారు.డిఎస్పికి ఎస్ఐ విక్రమ్ స్వాగతం పలికారు.డిఎస్పి సిబ్బంది పని తీరును,పెండింగ్ ఫైల్స్,చోరీలు, కేసుల స్థితిగతులపై రికార్డులను తనిఖీ చేశారు.కేసుల దర్యాప్తులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ పద్ధతులను పాటించాలని,శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా విధులు నిర్వహించాలని,పోలీస్ సిబ్బందికి సలహా సూచనలు చేశారు.పోలీస్‌స్టేషన్ రికార్డులను, పరిసరాలను, ఎస్ఐ విక్రమ్ పనితీరును పరిశీలించిన,డిఎస్పి వెంకటేశ్వర్లు సంతృప్తి వ్యక్తం చేశారు

# మహిళల ఆర్థిక ప్రగతికి నవరత్నాలు తోడ్పాటు

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో మహబూబ్ నగర్ ఫస్ట్ ( నవరత్నాలు) లో బ్యూటీషన్, కంప్యూటర్ మరియు ఫ్యాషన్ డిజైనింగ్ లలో 240 మంది నిరుద్యోగ మహిళలకు నైపుణ్య శిక్షణను ట్రేనర్స్ ను నియమించి , మూడు నెలలపాటు ఉచితంగా శిక్షణ ఇప్పించారు. శిక్షణ పొందిన వారికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశం తో బ్యాంక్ మేనేజర్లతో మాట్లాడి శిక్షణ పొందిన వారికి అవసరమైన రుణాలు ఇవ్వాలని బ్యాంకు మేనేజర్ లకు ఆయన సూచించారు. ఎమ్మెల్యే సూచన మేరకు బ్యాంక్ అధికారులు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. రుణాలు పొందాలంటే అకౌంట్ కలిగి ఉండడం తప్పని సరి కాబట్టి, మహబూబ్ నగర్ ఫస్ట్ ( నవరత్నాలు ) కేంద్రంలో గతంలో శిక్షణ పొందిన వారికి మరియు ఇప్పుడు శిక్షణ తీసుకుంటున్న వారికి, మహబూబ్ నగర్ ఫస్ట్ (నవరత్నాలు) కార్యాలయంలో శుక్రవారం కెనరా బ్యాంక్ అధికారులు జీరో అకౌంట్ లను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఫస్ట్ (నవరత్నాలు) పర్యవేక్షకులు గుండా మనోహర్, ఇంచార్జీ నిజలింగప్ప, మరియు బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్ష కేంద్రం తనిఖీ : డీఈవో రమేష్ కుమార్





**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులనుపరిశీలించారు. కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ తీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈనెల 21న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా కొనసాగుతున్నాయని అన్నారు. ఉదయం 8 గంటలకు చారకొండ పోలీస్ స్టేషన్ నుంచి జిల్లాలోని 60 పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్మెంట్ అధికారులతో పరీక్షల నిర్వహణపై సెట్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. చీఫ్ సూపరింటెండెంట్లు తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల్లోని రూములను సందర్శించి సిబ్బందికి రోజువారి సూచనలు అందించాలని సూచించారు.పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లను అనుమతించారాదని ఆయన స్పష్టం చేశారు. అనంతరం చారకొండ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## ఐడిఓసిలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయం

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడిఓసీ)లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.కలెక్టరేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ను శుక్రవారం కలెక్టర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ సత్యనారాయణతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ బ్యాంక్ ద్వారా ప్రతి రోజు నగదు, డిజిటల్ లావాదేవీలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉద్యోగులు వినియోగించుకోవాలని తెలిపారు. బ్యాంక్ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ మెరుగైన సేవలు అందించాలని కోరారు కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, డిపిఆర్ఓ సీతారాం, ఎల్ డి ఎం కౌశల్ కిషోర్ పాండే, ఏ ఎల్ డి ఎం సాయి, బ్రాంచ్ మేనేజర్ సతీష్, ఇతర బ్యాంక్ అధికారులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమానిత వ్యక్తులపై కన్నేసి ఉంచాలి : ఎస్.పీ డి. జానకి.



**మహబూబ్‌నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** అనుమానిత వ్యక్తుల పై కన్నేసి ఉంచాలని పదవ తరగతి ప్రతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించాలని స్థానిక పోలీసులకు అధికారులు మహబూబ్ నగర్ జిల్లా ఎస్.పీ డి. జానకి స్పష్టం చేశారు. పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పరీక్షా కేంద్రాలలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని గాంధీ రోడ్ హై స్కూల్, క్రీస్తుజ్యోతి హై స్కూల్ వంటి పరీక్షా కేంద్రాలను సందర్శించి, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థుల రాకపో కలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. అలాగే పరీక్షా కేంద్రాలలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. పరీక్షా హాల్‌లో క్రమశిక్షణ పాటిస్తూ విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి అనుకూల వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పరీక్షా హాల్‌లోకి మొబైల్ ఫోన్లు తీసుకురావొద్దని స్పష్టం చేశారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757